

## ప్రజలు కొత్తవారికి అవకాశం ఇవ్వాలి

- తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- యాద్గార్ పూర్ సర్పంచ్ అభ్యర్థి షేక్ మున్వార్

**కోటగిరి,దీక్షప్రభ :** ప్రజలు గతంలో సర్పంచ్ గా పనిచేసిన వారికి కాకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వాలని యాద్గార్ పూర్ సర్పంచ్ అభ్యర్థి షేక్ మున్వార్ కోరారు. గ్రామ ప్రజలందరికీ సేవ చేసేందుకు తాను సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డారని ప్రజలు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తాను సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలోని ప్రతి గల్లీలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తి చేస్తానని అన్నారు. గ్రామంలో జనరల్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో అన్ని కులాలకు కమ్యూనిటీ హాళ్లను నిర్మించేందుకు నిధులు తీసుకువస్తానని చెప్పారు. గ్రామ ప్రజలందరూ ఈసారి తప్పకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరారు.

## గ్రామ అభివృద్ధి జరగాలంటే యువతకు అవకాశం ఇవ్వండి

- కత్తెర గుర్తు కు ఓటు వేసి నన్ను గెలిపించండి
- జల్లపల్లి ఫారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దస్తగిరి



**కోటగిరి,దీక్షప్రభ:** గ్రామస్తులందరు ఒకసారి యువతకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని జల్లపల్లి ఫారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దస్తగిరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళరం గ్రామంలోని ఆయా కాలనీ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి జరగాలంటే యువకులు రాజకీయాల్లోకి రావాలని అందుకు గ్రామ ప్రజలందరూ యువకులకు సహకరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరి భాగ్యస్వామంతో ముందుకు వెళ్తానని అన్నారు. తాను పేద ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో సర్పంచ్ పోటీ చేస్తున్నానని అందరూ ఆశీర్వ దించి కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులకు కోరారు. యువత రాజకీయంలో ఉంటే గ్రామం ఇలా అభివృద్ధి చేస్తుందో ప్రజలకు చేసి చూపిస్తానని అన్నారు.

## బస్వాపూర్ అభివృద్ధి కోసం సర్పంచ్ గా గెలిపించండి

- సర్పంచ్ అభ్యర్థి పుట్టా శ్రీధర్



**కోటగిరి,దీక్షప్రభ :** బస్వాపూర్ గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ ఆశీర్వదించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని పుట్టా శ్రీధర్ పేర్కొన్నారు. బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాను పదవిలో ఉన్నా లేకున్నా గతంలో గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని సర్పంచ్ గా గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. ప్రజలందరూ తన సేవా గుణాన్ని చూసి గ్రామ అభివృద్ధి కోసం భారీ మెజారిటీతో తనను సర్పంచ్ గా గెలిపించాలని అన్నారు. తనను గెలిపించేందుకు అందరూ బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు.

## అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

- అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తా
- కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి పుప్పల చిన్న గంగారం

**కోటగిరి,దీక్షప్రభ:** కొత్తపల్లి సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పేద ప్రజల సేవ చేస్తానని కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి పుప్పల చిన్న గంగారం పేర్కొన్నారు. మంగళవారం పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయన గ్రామంలో తన అనుచరులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.... తాను గెలిస్తే గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. ప్రజలు తనకు అవకాశం ఇస్తే నిత్యం అందుబాటులో ఉండి పేద ప్రజల సేవ చేస్తానని అన్నారు. తనకు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల్లో మద్దతు ఉందని చెప్పారు. తాను సర్పంచ్ అయ్యాక గ్రామంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తారని చెప్పారు.



# పట్టణ మరియు రూరల్ ఖాజీగా హజ్రత్ మౌలానా మహమ్మద్ సైపుల్లా రషాది..!

- నందికొట్కూరు గవర్నమెంట్ ఖాజీగా ఎన్నిక..
- నియామక పత్రం అందించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేగిత్త, మద్దూరులను సన్మానించిన మైనార్టీలు



**నందికొట్కూరు దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణ మరియు రూరల్ ఖాజీగా పట్టణానికి చెందిన హజ్రత్ మౌలానా మహమ్మద్ సైఫుల్లా రషాదిను రాష్ట్ర కూటమి ప్రభుత్వం నియమించింది. మంగళవారం అల్లూరు గ్రామంలో నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, బ్రాహ్మణ కొట్కూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమరెడ్డి ల చేతుల మీదుగా నియామక ధ్రువ పత్రం హజ్రత్ మౌలానా మహమ్మద్ సైఫుల్లా రషాది కు అందజేశారు. ఈయన 10 సంవత్సరాలు ఖాజీగా పదవిలో కొనసాగనున్నారు. అయన నియామకం పట్ల మైనారిటీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు ఎమ్మెల్యే , మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డిని పూలమాలవేసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం నియామక పత్రం అందుకున్న ఎమ్మెల్యే షేక్ ను గ్రామానికి చెందిన కొంత మంది మైనార్టీ సోదరులు పూలమాలవేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని సమాజానికి సేవ చేస్తూ , ధార్మిక మార్గం చూపుతూ మానవతా విలువలను నిలబెట్టే వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కొట్కూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఖాజా మొహిద్దీన్, టీడీపీ నాయకులు లాడెన్, అబ్దుల్ రజాక్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ శ్రేణులతో పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం

నందికొట్కూరు నియోజవర్గ పరిధిలో 60 వేల సంతకాలతో కోటి సంతకాల సేకరణ కరపత్రాలు వైసిపి కార్యాలయానికి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో అందచేత



వైసీపీ శ్రేణులతో పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం

**నందికొట్కూరు దీక్ష ప్రభ :** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణతో ప్రజా వైద్యం క్షీణిస్తుందని మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వైసిపి నాయకులు జబ్బర్,పగిడ్యా ల మండల కన్వీనర్ పూల్యాల నాగిరెడ్డి పట్టణ అధ్యక్షులు మన్సూర్ పేర్కొన్నారు. మంగళవారం నందికొట్కూర్ నియోజకవర్గం పరిధిలోని 60 వేల కోటి సంతకాలు కరపత్రాలను సమీకరించి పట్టణ వైసీపీ శ్రేణుల తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉచిత వైద్యం విద్య అందించేందుకు 17 మెడికల్ కాలేజీలు ప్రవేశపెట్టి ఐదు పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటుకరణం చేయడంతో బడుగు బలహీన వర్గాపేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోతుందన్నారు. అనంతరం నేడు నియోజవర్గ ఇన్చార్జి సుధీర్ దారా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వైసీపీ కార్యాలయానికి తరలించడం జరుగుతుందని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జబ్బర్ ,పగిడ్యాల మండల కన్వీనర్పూల్యాల నాగిరెడ్డి, నందికొట్కూరు పట్టణ అధ్యక్షులు మన్సూర్ , మాధురి,నాయబ్, లడ్డు, మధు,మరియు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య వైసీపీ నాయకులు, వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి ప్రజలు ముసుగు రాజకీయాలను పసిగట్టాలి

- బి ఆర్ ఎస్ హయాంలోనే కోటగిరి అభివృద్ధి చెందింది
- మరో రెండు సంవత్సరాలలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- బీఆర్ఎస్ సర్పంచ్ ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుంది
- కాంగ్రెస్ పై ఒంటరి పోరాటం చేస్తున్నాను ప్రజలు మద్దతు ఇవ్వాలి
- బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తేల్ల రవికుమార్

**కోటగిరి,దీక్షప్రభ:** సర్పంచ్ పదవి కోసం కొందరు చేస్తున్న ముసుగు రాజకీయాలను ప్రజలు పసిగట్టాలని కోటగిరి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తేల్ల రవికుమార్ పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కోటగిరిలో మంగళవారం మంగళవారం ఆయన తన మద్దతు దారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎలమంచిలి శ్రీనివాస్ పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సార్ నమస్తే సర్పంచ్ పదవి కోసం కొందరు ములుగు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో వారి కుటుంబానికి ప్రజలు అవకాశం ఇచ్చిన మళ్లీ ఒక్క అవకాశం అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. రాబోయే రెండు సంవత్సరాల్లో మళ్లీ రాష్ట్రంలో కెసిఆర్ సర్కారే వస్తుందని ప్రజలందరూ ఇది గమనించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కోటగిరి గ్రామంలో కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. సార్ నమస్తే కాంగ్రెస్ నాయకుల ముసుగు రాజకీయాలను ప్రజలు పసిగట్టాలని సూచించారు. ప్రజలు విద్యావంతులను వివేకవంతులను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజల వైపు ఉండి ప్రజా సమస్యలపై పోరాడే నాయకులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తాను ఒంటరి పోరాటం చేస్తున్నానని ఈ సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు తనకు అండగా నిలవాలని కోరారు. తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





## విద్యార్థులు చదువు క్రమశిక్షణతో

- తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి
- స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు
- అధినేత బి.వి. దినేష్ రెడ్డికి ఘనంగా సన్మానం



**నందికొట్కూరు దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణంలోని కోట వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో, విద్యార్థుల సందడి నడుమ 'మ్యూజిక్ ఆగితే %-% స్టాచ్యూ లాగా నిల్చో!' అనే వినూత్న ఆటను 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థుల కోసం నిర్వహించారు. విద్యార్థులకు క్రమశిక్షణ తోనే భవిష్యత్తుకు పునాది అని సమాజ సేవకుడు సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు పేర్కొన్నారు.ఈ సందర్భంగా, 04-12-2025న జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కోసం దాదాపు 350 మందికి 'కవ్వ, బన్ను మరియు మిక్సర్', అలాగే 40 మంది విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేసిన శ్రీ లక్ష్మీ బాలాజీ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, నందికొట్కూరు అధినేత బి.వి. దినేష్ రెడ్డి ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు మాట్లాడుతూ క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం భవిష్యత్తుకు దృష్టి ఇవే విద్య నిచ్చే గొప్ప వరాలు విద్య మనిషిని తీర్చిదిద్దుతుంది. శక్తివంతమైన సాధన విద్యార్థులకు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని గురువులను గౌరవించి తల్లిదండ్రులు ఆచారి నెరవేర్చి దిశగా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాదంతో మరోసారి గెలుస్తా

- పోచారం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- హంగర్గా సర్పంచ్ అభ్యర్థి ఉదయ్ భాస్కర్

**కోటగిరి,దీక్షప్రభ :** హంగర్ గా గ్రామ ప్రజల ఆశీర్వాదంతో తాను మరోసారి గ్రామ సర్పంచ్ గా గెలుస్తానని హంగర్ గా సర్పంచ్ అభ్యర్థి ఉదయభాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా మంగళవారం ఆయన గ్రామంలో తన మద్దతుదారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.... గత 20 ఏళ్లుగా గ్రామంలో తమ కుటుంబం చేసిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని. గ్రామానికి ఎమ్మెల్యే పోచారం అడిగినవి కాదనకుండా నిధులు ఇచ్చారని చెప్పారు. తాను మరోసారి సర్పంచ్ గా గెలవడం ఖాయమని గెలిచాక పోచారం సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. గ్రామ ప్రజలందరికీ మౌలిక బస్సుల కల్పన, గ్రామాన్ని స్మార్ట్ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. ప్రజలు ఇతరులు చెప్పే మాయమాటలు నమ్మకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తనకు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



